## అధ్యాయము-5

## వెలుగు దండమును అందించుడి

## (Pass On a 'Light Baton')

### మార్గదర్శక సూత్రము - 65

### అంతియొకయ సంఘము వలె పంపించు సంఘములను సిద్ధపరచుము

పంపించు సంఘములు అంతియొకయలోని సంఘమువలె వుండాలి. ఈ సంఘము నుండి పరిశుద్ధాత్మ, పునరుత్థానుడైన ప్రభువు అపోస్తలులుగా సేవ చేయమని వరములిచ్చిన వారిని ఆ పనికై పంపాడు. (అ.కా. 13:1-3). వారు "పంపబడిన వారు". వారు భూసంబంధ ఆస్తులను విడిచి శిష్యులనుగా చేయుటకు నశించిన ప్రాంతములకు తరలి వెళ్ళారు. బైబిలు సత్యమును అంగీకరించే విధేయతా సంఘములు "గొలుసు ప్రతిచర్య" తో తర, తరముల సంఘములను పునరుత్పత్తి చేయగలుగుతాయి. ఈ విధానము 2తిమోతి 2:2 నందు ఇప్పటికే తెలియజేయబడింది. "నీవు అనేక సాక్షుల యెదుట నా వలన వినిన సంగతులను ఇతరులకు బోధించుటకు సామర్థ్యముగల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము".

**మిషనరీ జట్టు నిర్మాణమును గూర్చి పంపించు సంఘ ప్రశ్నలు :**

ప్రశ్నలు ఎన్నో... సమాధానాలు మరెన్నో.. అయినా ఒక్కటీ అంతిమంకాదు. జట్ల నిర్మాణము కొరకు, జట్టు సమస్యల పరిష్కారం కొరకు ఈ క్రింది తూకపు పట్టీని ఉపయోగించి సంఘములను పురికొల్పుము.

యేసు, ఆయన అపోస్తలులు అధికారుల చేత నిర్భందించబడినప్పుడు తప్ప, ఎల్లప్పుడూ ప్రత్యేక గుంపులుగా పనిచేశారు. ఒంటరిగా పనిచేయటం వల్ల అధైర్యంతో వెనుదిరగటమేగాక ఒక్కోసారి నైతికంగా కూడా పతనమయ్యే అవకాశం వుంది. అందుకే ఎక్కువ మంది కలిసి సమాజముగా పని చేస్తారు. వీలయితే కొన్ని జట్లు లేక ప్రత్యేక గుంపులు ఒకేచోట పని చేయవచ్చు. ప్రతి జట్టులోను అనేకమంది జాతీయులు వుంటారు. అనుభవం గలిగిన విదేశీయుడు శిక్షకుడు నేపథ్యంలో వుండి వారిని నడిపిస్తుండగా, జాతీయులు సహితం నాయకత్వాన్ని స్వీకరించవచ్చు. దేవుని పనిలో వివిధ వరములు, నైపుణ్యములు ఏకీభవించి పనిచేయాలి. తల్లి సంఘ శరీరములోని జీవము (life) ను కుమార్తె సంఘ శరీరములలో పునరుత్పత్తి చేయుటకు కొనిపోబడు ఆత్మీయ DNA శరీరము (జట్టు) ద్వారా ప్రయాణము చేయుట మంచిది. ఒంటరి వారు సాధారణంగా బలహీనమైన సంఘములనే ప్రారంభిస్తారు. అవి పుట్టుక నుండే కొన్ని లోపాలతో వుంటాయి. బలవత్తరమైన పరిచర్యలు గానీ, ఆత్మీయ సుగుణాలుగానీ అందులో వుండవు. ఏమైనప్పటికీ, జట్టు క్రైస్తవ లక్షణాన్ని సుళువుగా ధరించుకొని నూతన జాతీయ పనివారిలోను, సంఘములలోను ఐక్యతను సాధిస్తుంది.

**బలవత్తర జట్టుల కొన్ని సామాన్య గుణముల తూకపు పట్టీ**

=) ఆరుగురి కంటే తక్కువ పనివారు ..

=) విస్తృతమైన వివిధ పరిచర్యలకై ప్రయాసపడగల సమతూకమైన వరములు, నైపుణ్యములు.

=) స్థానిక భాషను, సంస్కృతిని నిరంతరంగా నేర్చుకోగల అలవాటు.

=) పరంజా (Scaffold) వలె తాత్కాలికం (జాతీయ సంఘములే శాశ్వతములు).

=) మరొక సంస్కృతి వారి వద్దకు వెళ్ళేముందు, చిన్న సంఘములు స్థాపించుటకొరకు, పునరుత్పత్తికి కలిసి సేవజేస్తారు.

=) సభ్యులు పది సంవత్సరములకు మించని వయస్సు తేడాతో వుంటారు.

=) వారి దర్శనము, గురి, సాధారణ విధానములతో సమ్మతి గలిగివుంటారు.

=) ప్రత్యేక గుంపులను కనీసం సంవత్సరమునకొకసారి పునర్నిర్మిస్తారు.

=) పాశ్చాత్యులయితే, జట్టు ఆరాధనా శైలి, ఎదుగుతున్న సంఘశైలికి వేరుగా వుంటుంది.

=) కార్యములకు ప్రత్యేకించి స్వతంత్ర ప్రతిపత్తి కల్పించుట.

=) సంస్కృతికి అనుగుణంగా మధ్యస్థ గురుల (goals) విధానములను మార్పు చేయుట.

**విదేశి (Expatriate) – జాతీయ కలయిక జట్టులలోని కొన్ని సాధారణ లక్షణముల తూకపు పట్టీ:**

=) జట్టులో ఒక విదేశీయుడు ఐదుగురు జాతీయులు ఉండునట్టు సమ తూకమును కొనసాగిస్తారు.

=) అవసరమైన నైపుణ్యములను వారు అనుసరించి, ఆలస్యం లేకుండా వాటిని జాతీయ నాయకులకు బదిలీ చేస్తారు. జట్టు సభ్యులలో అవసరమైన నైపుణ్యాలు కొరవైతే వారప్పుడు వారికి సహాయం చేయడానికి తాత్కాలికంగా వేరొకరిని పిలుస్తారు.

=) వారు పంపించు సంఘము లేక సంస్థకూ, ఏదేని జాతీయ సంఘము లేక సంస్థకు మధ్య కలసి పని చేయుటకు జట్టును చేర్చుకొనునట్టు ఒప్పందమును ఏర్పాటు చేస్తారు

=) స్థానిక సంస్కృతి(host culture)ని అర్థంజేసుకొని, స్థానిక సంస్కృతికి సంబంధించిన పదజాలం వాడునట్లు వారు మరింత శిక్షణ పొందుతారు.

**బలవత్తర జట్టులు విడనాడవలసిన సాధారణ సంకటముల తూకపు పట్టీ**

=) భవంతి(జాతీయ సంఘం) ని కట్టకుండా, పరంజా(మిషనరీ గుంపు) ను కొనసాగించి కాలం గడపడం.

=) వారి సొంత ఇష్టానుసారం జాతీయ పరంజా(సంఘస్థాపనా జట్టు) ను కల్పించి కొనసాగించడం.

=) నూతన సంఘములకు విదేశీ జట్టును మాదిరి చేయటం.

=) జాతీయుల కంటె విదేశీయులు ఎక్కువ ఉండునట్లు విదేశీయుల సంఖ్యను పెంచటానికి ప్రయత్నించటం

=) జాతీయ సంఘము ఏర్పడినప్పుడు స్థానికులలో నుండి దాని కాపరత్వమునకు ఒకరిని ఏర్పాటుచేయక, దానికి కాపరత్వము చేయుట.

=) క్షేత్ర అవసరంతో నిమిత్తం లేకుండా మరి కొంతమందిని చేర్చుకొనటానికి, పని అప్పగించడానికి ఏజన్సీకి అధికారమిచ్చుట.

=) తక్కువ కాలంలో నెరవేరు పరచర్యలను దీర్ఘకాల పరిచర్యలుగ చేయుట.

<u>స్థానిక పరిచర్యలకు పాశ్చాత్య ద్రవ్య సహాయం కావాలా ?</u>

తక్కువ జీతమునకు పని చేయుచూ, భాషను, సంస్కృతిని ఎరిగిన జాతీయ పనివారికి పాశ్చాత్య డాలర్లు ఎందుకు పంపకూడదు? కొన్ని సందర్భాలలో అది ఎంతో చక్కగా పని చేసింది, కాని కొన్నిసార్లు ఘోరంగా విఫలమైంది. డోనాల్డ్ K.స్మిత్ ఇలా అంటారుః

"పరాధీనత ఆత్మాభిమానమును పోగొడుతుంది, ఎందుకంటే అది తీసుకోవటం తప్ప ఏమీ చేయలేని స్థితి. పొందువాడు ఇచ్చువానిని అనుకరిస్తూ సొంత సంస్కృతీ సంప్రదాయమును విడిచిపెడతాడు. పర్యవసానంగా మరింత సహాయం కొరకు ఎదురు చూస్తాడు. ఇది మానసిక, సాంఘీక అస్థవ్యతకు దారి తీస్తుంది. వారు శక్తిహీనులయి, వారి సొంత వ్యవహారములను సహితం చూచుకోలేని స్థితికి దిగజారుతారు."

విదేశీ మిషనెరీలు శిక్షణను, వనరులను అందించి జాతీయ మిషను ప్రయోజనాలకు తోడ్పడి వాటిని బలపరచినప్పుడు మాత్రమే ఉమ్మడి పని బాగుంటుంది. భాగస్వాములందరూ వనరులను, నిర్ణయాధికారములను నిజాయితీగ పంచుకొన్నప్పుడే భాగస్వామ్యం విజయవంతమౌతుంది. ఉచితమైన పద్దు (Accounting), హద్దు(Accountability) లేకుండా డబ్బు పంపుతూ వుంటే చివరికది సమస్యలకు దారితీస్తుంది.

=) <u>**దురాశ:**</u> ధనదాహంతో వున్న పనివారిని, సంఘపునరుత్పాదన కాక, సంపదే లక్ష్యమైన జాతీయ సంస్థలను డాలర్లు ఆకర్షిస్తాయి.

=) <u>**భయం**</u>: జాతీయ పని వారు నూతన సంఘములు విస్తృతమైన యెడల వారికొచ్చు 'డబ్బు' (పాశ్యాత్య నిధులు) చిన్న చిన్న భాగములుగ విభజింపబడి వారి ఆదాయం తగ్గుతుందనే ఉద్దేశంతో సంఘస్థాపనా ఉద్యమమును చేపట్టరు.

=) <u>**అధీనత**</u> ః జాతీయ సేవకులు, ప్రత్యేకించి కాపరులు పాశ్యాత్య సహాయమును నమ్ముకొని, వారి సంఘములలో క్రైస్తవ గృహనిర్వాహకత్వమును అశ్రద్ధ చేస్తారు, హెర్‌బర్ట్ క్యానే ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్యకర సంఘ ఉద్యమమును సర్వే చేసి విదేశీ నిధులపై ఆధారపడని సంఘ ఉద్యమమే అత్యుత్తమ బలవత్తరమైనదని తేల్చి చెప్పాడు. ఇవి సొంత సంస్కృతికి తగిన రీతిగ ఆరాధిస్తున్నాయని అంటారు.

=) <u>**ఇష్టానుసారమైన మనస్సు**</u> ః జాతీయ సంస్థలు విదేశీ వనరులలో పని చేస్తున్నప్పటికీ, వారికిష్టానుసారంగా సంఘ నియామకాలు, శిక్షణలు నిర్వహిస్తున్నాయి.

=) **అవిధేయత** ః వెళ్ళి, నశించిన ప్రజాగుంపుల నుండి శిష్యులను చేయుడి అను యేసు గొప్ప ఆదేశం ప్రాచ్య, పాశ్చాత్యులకు సమానంగా వర్తిస్తుంది–భౌగోళికంగా దగ్గరగా వున్నవారికి మాత్రమే గాదు.

=) **క్రమహీనత**ః క్రొత్త, ఆత్మీయంగా ఎదగని సంఘములు శిక్షణలేని మిషనెరీలను పంపినప్పుడు, వారు ఇక్కడ చెప్పబడ్డ పొరపాట్లను చేయవచ్చు.అందుకే వీరు అనుభవం గల భాగస్వామ్య సంఘముల ఉపదేశకుల నుండి శిక్షణ పొంది, వాస్తవిక మార్గదర్శిక సూత్రముల నెరిగిన యెడల వాటిననుసరించగలరు.

=) **విభజన** ః కొంతమంది పనివారు వెలుపల నుండి వేతనములు పొంది, మరికొందరికి లభించని యెడల ఆగ్రహము వేళ్ళూని విభజన సాధారణంగా వర్తిస్తుంది.

జమైకాలోని మిషన్స్ ఆచార్యుడగు వాయెన్ అల్లెన్ అను నాయన కాపరత్వ ఆర్థిక సహాయం పై గొప్ప పరిశోధన జరిపి తెలియజేసేదేమంటే, పాస్టర్లకు ఆర్థిక సహాయమును అందించిన మూడు కరీబియన్ జిల్లాలలోను సంఘ ఎదుగుదల ఆగిపోయింది.

=) విదేశీ డబ్బుగనక ఇస్తే అది జాతీయులగు మిషనెరీలకు , సువార్తికులకు మాత్రమే ఇవ్వాలి.

=) స్వదేశీ సంఘములే వాటి కాపరత్వ బాధ్యతను స్వీకరిస్తూ , సాధ్యమైనంత త్వరలో కాపరులను పోషించాలి.

=) స్వదేశీ మిషనరీలు సంఘములు స్థాపించినప్పుడు సంఘములను స్థానికుల వైపు త్రిప్పి పోషణ విషయంలో వారి సొంత కాపరిని వారే పోషించుకొను మాదిరి ఏర్పాటు చేయాలి.

**మిషనెరీలు ఎంతకాలం ఉండాలి ?**

విలక్షణా సంస్కృతి సంఘస్థాపన (cross-cultural church planting) కట్టు దిట్టంగా ఉండాలంటే, దానిని ఎప్పుడు, ఎక్కడ ప్రారంభించాలో మాత్రమేగాక ఎప్పుడు, ఎలా వదిలి వెళ్ళాలో సహితం ఎరిగి యుండాలి. విజయవంతులగు మిషనెరీలు నూతన పితృ పరిచర్యలను ప్రారంభించుటయే గాక, ఆ నూతన పరిచర్యను క్షేత్రములోని జాతీయ నాయకులకు బదలాయించి వెళతారు. హేరాల్డ్ ఫుల్లర్ మిషన్ పరిచర్యను గూర్చి నాలుగు ‘ P ’ లు చెబుతారు. అది (1)ప్రారంభం లేక పునాది (Pioneering) (2) పితృత్వము (parenting) (3) పంపకము (Partnership), (4) పాలుపంపులు (Participating) .వీటికి మరొక చివరి ‘ P’ ని చేర్చవచ్చు అది (5) పనిబదిలీ (phasing out), పంపెడి (పంపు) సంఘములు వారి మిషనెరీలను ఈప్రశ్నలకు సమాధానాలు అడగాలి.

=) శిష్యులు బాప్తిస్మం పొందారా?

=) పునరుత్పత్తి చెందు గుంపులుగా వారు కూడుకుంటున్నారా?

=) ప్రభువైన యేసుక్రీస్తు ఆజ్ఞలకు వారు విధేయులగుచున్నారా?

=) ఆరాధన ప్రధాన మూలకాలు(Elements)ఉన్నాయా?

=) బలిష్ఠమైన బైబిలు బోధన ద్వారా జాతీయనాయకులు పునరుత్పత్తి చెందుతున్నారా?

వారి తాత్కాలిక పరంజాను గూర్చి క్షేత్రంలోని విదేశీ మిషనెరీలు సహితం ఇవే ప్రశ్నలు అడగాలి.

మిషనెరీలు గనుక చాలా ఎక్కువ కాలం వారిని అంటిపెట్టుకొని వున్నట్లయితే స్థానిక నాయకత్వమును దెబ్బ తీసిన వారవుతారు అంటూ హెచ్చరిస్తారు డెట్‌లెఫ్ బ్లోచెర్. నిరంతరము నిలుచు యేసు కట్టిన కట్టడము జాతీయ సంఘమే (మత్తయి16:18 ;ఎఫెసీ 2: 19–22) . పౌలు, అతని సహచరులు పునరావృతంగా వేసి, తీయు తాత్కాలిక పరంజావలెనే పరిచర్యజేశారు.(అ.కా.13–21) వారు విత్తనం వేశారు, నూతన ఎదుగుదలకు నీరు పోశారు. మరప్పుడు నూతన సంఘములను క్రొత్తగా ఏర్పాటు చేయబడ్డ పెద్దల చేతులలో ఉంచి పండిన ఇతర పొలములకు వెళ్ళారు.

ప్రభువు పని విదేశీయుల చేతులలోనే వుండిపోవడం స్వదేశీ సంఘ ఎదుగుదలను, పునరుత్పత్తిని తిరుగులేకుండా దెబ్బతీస్తుంది.పరంజా(Scaffold) విధానం జాతీయులలోని సామర్థ్యములను కనుగొంటుంది. వారిని పైకి లేపుతుంది, వారికి శిక్షణనిస్తుంది,అలాగే “వెలుగుదీపమును” వారు ఇతరులకు అందించుటకు వీలుగా పనిని వారికి అప్పగించుతుంది.ఈ విధంగా మిషనెరీలు జాతీయులను చూసి పొంగిపోతూ మరొక నూతన కార్య సిద్ధికై తరలి వెళతారు.ఖచ్చితంగా ఆరోగ్యవంతమగు నూతన సంఘములు వారి సంస్కృతీ, సరిహద్దులను దాటి బయటికి చూస్తాయి.“ “లైట్ హౌస్” ఓడను నడిపించినట్టు, “దర్శనం” చెదరని గురి వైపు మన కన్నులను కేంద్రీకరిస్తుంది.”

అనేక వేల సంస్కృతులున్న ఈ లోకంలో అనేక వేలు (సుమారు 3వ వంతు ప్రపంచ జనాభా) ఇంకనూ వారి సంస్కృతిలో పునరుత్పత్తిజెందు సంఘములు లేకయే ఉన్నారు. వీరిలో ఆదికాండము 12 లో చెప్పబడ్డ “ గోత్రములు” మత్తయి 24,28 అధ్యాయంలో చెప్పబడ్డ “రాజ్యములు” (Nations) ఇమిడి వున్నాయి. నేటి నవీన ప్రపంచంలో సువార్త అందని ప్రజా గుంపులలోని అనేకులు ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళారు. ఉదాహరణకు అనేక కులములకు చెందిన హిందువులు ఇండియాలోనే గాక మెడగాస్కర్, పశ్చిమ ఆఫ్రికా, అమెరికాలలో కన్పిస్తారు. 21వ శతాబ్ది ప్రారంభానికి సువార్త అందని ప్రజా సమూహములలోని 95% ఉత్తర ఆఫ్రికా, దక్షిణ ఆసియా, ఇండోనేషియాలలో కన్పిస్తారు. ప్రపంచ క్రైస్తవేతర సంస్కృతులు మహమ్మదీయ, హిందూ, బౌద్ధ, షింతో, తాయి (Taoist), కన్‌ఫ్యూషియన్, మతాతీత–భౌతికవాదులుగ విభజింపబడి వున్నారు.

## మార్గదర్శక సూత్రము - 66

### నూతన నాయకులకు శిక్షణనిచ్చు (mentor) వారిని వివేకము గలిగి ఏర్పాటు చేయుము

*తలనెరిసిన పెద్దలు, సంవత్సరాల తరబడి అనుభవం గల పనివారు మాత్రమే నూతన నాయకులకు మెంటర్లుగా సేవ చేయగలరు.*

*కాదు ! అనేకసార్లు క్రొత్తకాపరులు ఇతరనూతన కాపరులకు అత్యుత్తమ శిక్షకులుగ వుంటారు. వారి మంచి పనులను వీరితో పంచుకుంటారు అయినప్పటికీ, అనుభవం గల ఒక సేవకుడు వారి పరిచర్యను గమనిస్తూ వుండాలి. మెంటరింగ్ ఎవరు చేయాలో చూద్దాం.*



"నీవు అనేక సాక్షుల యెదుట నా వలన వినిన సంగతులను ఇతరులకును బోధించుటకు సామర్థ్యము గల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము" (2 తిమోతి 2:2). నూతన సంఘ నాయకులకు శిక్షణనివ్వవలసి వచ్చినప్పుడు మూడు తప్పనిసరి ప్రశ్నలు ఉద్భవిస్తాయి.

<u>మొదటి ప్రశ్న</u> : **"నూతన నాయకులకు శిక్షణనివ్వవలసినదెవరు ?"**

ఈ ప్రశ్న మరికొన్ని ఇతర రూపములలో కూడ వుండవచ్చు.

=) పరిపుర్ణత గల వాడు (a perfectionist) ఇలా అడుగుతాడు,

"నూతన నాయకులకు శిక్షణనివ్వటానికి ఎవరిని అంగీకరించరాదు?"

=) పని వత్తిడిలో వున్న కార్యనిర్వాహకుడు అడిగేదేమంటే,

"శిక్షణనిచ్చుట కొరకు నేనెవరిని నియమించగలను ?"

=) అధికారి అంటాడు

"ఎవరు నాకు నమ్మకంగా పని చేస్తారు ?

=) భద్రతలేని వ్యక్తి ఇలా మాట్లాడవచ్చు

"నేను గాక ఇంకెవరు శిక్షణ చేయగలరు ?

=) చక్కటి సమతూకంగ పనిచేసేవాడు అడుగుతాడు

"పౌలులాగ నూతన సంఘ నాయకులకు శిక్షణనివ్వటానికి సామర్థ్యం గలిగి అందుబాటులో ఉన్నవారెవరైనా వున్నారా ?"

వివేకముగల మిషనెరీలు ఇతరులను శిక్షణనిచ్చే వారి కొరకు వెదుకుతారు. ప్రారంభ పొలములలో సహోదరుల కంటే కొంచెము పెద్దగా వుండి, మంచి ఫలితాలను తీసికొను వచ్చు విద్యార్థులు అంతగా అనుభవం లేని వారైనా శిక్షణనివ్వవచ్చు.

**రెండవ ప్రశ్న : నాకు అనుభవం లేనిదాన్ని గూర్చి శిక్షణార్థులు అడిగితే ఎలా ?**

అన్నింటికి సమాధానములను వెంటనే నీవు ఎరిగియుండనవరత లేదు. అలాంటప్పుడు నీకు శిక్షణనిచ్చినవారిని గాని అనుభవం గల మరి ఇతర పనివారిని గాని అడగవచ్చు. ఎక్కువసార్లు ఉత్తమోత్తమ సహాయం విఫలురైన వారి వద్ద నుండి వస్తుంది, ఎందుకంటే వారు అనేక రీతులుగ పరీక్షింపబడి అనుభవంతో వుంటారు. ఈ పుస్తకము వలె శిక్షణ మీద వ్రాసిన మంచి పుస్తకాలు సహాయపడగలవు. మీరు వెళ్ళునప్పుడు వాటిని మీతో తీసికొని వెళ్ళండి. అనుభవము, నమ్మకములేని అనేక శిక్షకులు క్రొత్త నాయకులకు సహాయపడవలెననుకుంటారు. వీరు యేసు ప్రాథమిక ఆజ్ఞలతోపాటు, నూతన నిబంధనలో చెప్పబడ్డ ప్రధాన ప్రమాణములను, పరిచర్యలను ఎరుగవలసిన వారుగ వున్నారు.

**మూడవ ప్రశ్న : నేను చెప్పింది ఎవరు వింటారు ?**

కొందరు అవ్యక్త (Potential) మెంటర్లు "నేను అందంగాలేను, కొద్దిగా మాత్రమే చదువుకున్నాను. నా జాతి బానిసలుగా వాడబడతారు. నా దగ్గర ఎవరు నేర్చుకుంటారు?" అంటారు. భద్రతారాహిత్యం కొందరిలో లోతుగా వేళ్ళూనుకొని వుంటుంది. తిమోతి విషయములో సహితం అదే. తిమోతికి పౌలు సలహా అదే. ప్రభువు సహాయంతో బలవంతుడు కావాలని, అతని యవ్వనమును బట్టి ఇతరులు అతనిని తృణీకరింపగూడదని, వారిని నడిపించునట్లు మెంటరు పరిశుద్ధాత్మకు అవకాశం ఇచ్చిన యెడల, సాంఘీకంగా, అతనితో స్నేహం చేయటానికి ఇష్టపడని వారు సహితం అతని సలహాలను కోరతారు. అటువంటి శిక్షకులు నిశ్చయత గలిగి నిరంతరము బలపడుతూ వుండాలి. పౌలు తిమోతిని ఎంతగానో ధైర్యపరిచాడు. అపోస్తలుడగు పౌలు ఎవరిని అంతర్గత శిక్షకులుగా గుర్తించాడు ? 2 తిమోతి 2:2లో అతడు వారిని "ఇతరులకును బోధించుటకు సామర్థ్యము గల నమ్మకమైన మనుష్యులు" అని పిలుస్తున్నాడు.

## మార్గదర్శక సూత్రము-67

## ఆదేశించి బయటకు పంపుము



*నశించిన ప్రదేశములకు సంఘములు మిషనెరీలను పంపుటకు దోహదపడు మార్గములు వెదకుదాము.*

"పంపబడువారు" గ పరిశుద్ధాత్మ వరము పొందినవారిని కనుగొందాము. మీ సంఘములో బర్నబా వంటి వారిని గనుక నీవు కనుగొంటే కర్తవ్యం అతనికి శిక్షణనిచ్చి నశింపబడ్డ ప్రజలకు లేక ప్రదేశానికీ పంపటమే (అ.కా. 13:1-3). నీవుగా అతనికి శిక్షణనివ్వలేక పోయినప్పుడు సహాయం తీసుకో. విశ్వాసులను మిషను కొరకు నశించిన వారి వద్దకు పోవునట్లు చేసేది అపోస్తలిక వరము. అక్కడ వారు తమ ఇతర ఆత్మీయ వరములైన సువార్తీకరణ, సహాయములు, కృప, బోధనలను ఉపయోగించి పరిచర్య జరిగిస్తారు. కాపరత్వ వరము గల పనివారు నూతన మందను కాపు చేయటానికి ఇష్టపడతారు.

బర్నబా, పౌలులు అపోస్తలిక వరమును కనబరిచారు. పౌలు అనేక జాతులకు మళ్ళీ మళ్ళీ తన దర్శనం గూర్చి వ్రాశాడు. అతని హృదయం సంఘానికి ముడిపడి వుండలేదు. కొరింథిలో ఎంతమందికి బాప్తీస్మమిచ్చాడో కూడా అతడు గుర్తుంచుకోలేకపోయాడు. ఒకవేళ సంఘము, పిల్లసంఘమును కంటే, ఉత్సాహవంతుడగు కాపరత్వవరం గలవానికి దానిని అప్పగించి అపోస్తలికవరం గలవాడు మరొక ప్రాంతానికి తరలివెళతాడు. ప్రభువు, సంఘములకు అపోస్తలులను వాగ్దానం చేశాడు. (ఎఫెసీ. 4:11). పెద్దదైన పాత సంఘములలో అట్టి వరములుగల వారు వుంటారు. అందువల్ల వారు అట్టి వారిని కనుగొనాలి, శిక్షణ నివ్వాలి, పంపించాలి, కుమార్తె సంఘములు, మనుమరాళ్ళ సంఘములు వారి ద్వారా పునరుత్పత్తి చెందునట్లు వారిని బాధ్యులుగా వుంచాలి. అయినప్పటికీ సంఘం గనుక సంప్రదాయ మిషనరీ మూసపోసిన రూపము వైపు మాత్రమే చూసిన యెడల దాని నవీన మిషనెరీలను కనుగొనటంలో అది విఫలమవుతుంది.

<u>ఇతర సంస్కృతుల కొరకు పంటను సిద్ధపరచు</u> :

ప్రభువు యోనాను తనకు సంతోషం లేని తరగతి గదిలో వుంచాడు, యోనాకు కుదుపు కావాలి. 1) సంఘ స్థాపనలోను, 2) అనుభవం లేని నాయకులను శిష్యులుగ చేయుటలోను, 3) సువార్తీకరణలోను, పనివారికి శిక్షణనివ్వవలసి వుంది. పంపబడ్డ వారు 1) ప్రాథమిక బైబిలు ప్రమాణములు, 2) అనుదిన పట్టుదల గల ప్రార్థన, 3) చిన్న గుంపులలో ఆరాధన, 4) దేవుని వాక్యము ఛేదించి వెలికి తీయుట అను పునాది గల వారుగా వుండాలి. ఇతర సంస్కృతులలో కలిసిమెలిసియుండునట్లు ప్రాంతీయ భాషను స్పష్టంగా మాట్లాడునట్లు నేర్చుకోవాలి. పనివారు వారి వారి వరములను వివేచించి తెలుసుకొని వాటిగురిలోనే పనిచేయాలి, లేని యెడల నష్టపోతారు. మెంటర్లు, పర్యవేక్షకులు ఈ విషయంలో వారికి సహాయం చేయాలి.

<u>సంప్రదాయబద్ధంగా పనివారికి అధికారమునిమ్ము</u> :

కార్యసిద్ధికై దేవుని ఆత్మ నుండి శక్తిని, అభిషేకమును పొందుటకుగాను నిర్దిష్ట పరిచర్యల కొరకు నూతన పనివారి తలల మీద చేతులుంచి వారిని ప్రత్యేకపరచుము. ఆ పరిచర్యలను ఆయనే వారికి అప్పగించాడు. (అ.కా. 13:1-3). పెద్దలు హస్తనిక్షేపణం చేసి తిమోతిని దేవుని ఆత్మీయవరముకు అప్పగించారు (1 తిమోతి 4:14).

**<u>అభిప్రాయ లేఖను వ్రాయుము</u> :**

ఎటువంటి పరిచర్యకు అతడు అభిషేకింపబడ్డాడో, ఏ ప్రాంత పరిచర్యకు అతడు పంపబడ్డాడో తెలియజేయుచూ సంఘము తన అభిప్రాయమును వెలిబుచ్చుట వివేకము. నూతన పనివాడు, క్షేత్రమునకు వెళ్ళు పూర్వమే సంఘం సొంతంగా దీనిని తెలియజేయవచ్చు.

**<u>ప్రతిష్టను ఆషామాషీగా తీసుకోవద్దు</u> :**

కొంతమంది చేతులుంచుట అను ఆచారం ఏదో అది ఒక సంకేతం (Symbol) గాబట్టి అంత ప్రాముఖ్యమైనది గాదని అనుకుంటారు. అటువంటి దృక్పథం ఆయన సర్వశక్తిని శంకించటమే (అవిశ్వాసం). సర్వశక్తుడు, ఆయన కృపద్వారా, ప్రతి సంకేతమును అది సూచించు యదార్థమంతబలమైనదిగా జేశాడు. యదార్థతల సంకేతములు, 1) సమిష్టిగా అనుభవించు (communion) రొట్టె, గిన్నె, 2) నీటి బాప్తిస్మము, 3) వ్రాయబద్ద లేఖనము, 4) మాట్లాడబడు వాక్యమగు ప్రార్థన. నూతన పనివారి మీద చేతులుంచు వారికి గనుక ఈ విశ్వాసముంటే, అప్పుడు పరిశుద్ధాత్మ అతడిని నిజంగా శక్తినొందింపజేస్తాడు.

సంప్రదాయ పరిచర్య చేయు వారి కొరకే హస్తనిక్షేపణమని లేఖనము సూచిస్తున్నప్పటికీ, ప్రతిష్ఠ (commissioning) రెండు రకములుగ పరిణమించింది.

**1) <u>సంప్రదాయ అభిషేకము</u> :**

ఒక ప్రాంతములోని అనేక సంఘములకు చెందిన కాపరుల మండలి, పెద్దలు అభ్యర్థిని పరీక్షించి పరిచర్యకు సిఫారసు చేస్తారు. ఈ అభిషేకము శాశ్వతమైనదన్నట్టుగా చెప్పబడి, అదే ప్రమాణములు, ఆచరణ గల ఇతర డినామినేషనులోని సంఘముల చేత సహితం సాధారణంగా గుర్తింపబడుతుంది. అభిషేకమునకు సాధారణముగా సంప్రదాయ వేదాంత విద్య అవసరం. కొన్నిసార్లు అనుభవం కూడా సరిపోతుంది.

**2) <u>నియుక్తి లేక అనుమతి (Commissioning or Licensing)</u> :**

దీనిని సాధారణంగా అర్చకేతర కాపరి అనుమతి అని అంటారు. అనేక సంఘములలో ఈ అనుమతి అభిషిక్త కాపరి వలె కాపరత్వ నిర్వహణకు అధికారమిస్తుంది, అయితే వారి స్థానము శాశ్వతము గాదు. దీనికి సాధారణ అభిషిక్తమండలి అవసరత లేనందున ఇది ఇతర అన్ని సంఘముల, డినామినేషన్ల గుర్తింపుకు నోచుకోదు. సంఘము లేక సంస్థ మారినప్పుడు ఇతడు మరలా అనుమతి పొందవలసి వుంటుంది.

ఈ రెండు రూపములకు గుర్తింపులు మన ఆచారముగ మారినప్పుడు, అధికారమును నూతన నాయకులకు బదిలీ చేయునప్పుడు, బైబిలుకు విరుద్ధమైన అవసరతలను గూర్చి జాగ్రత్త గలిగి యుండాలి. మన సంఘ అధికారమే గనక దేవునికి విధేయత చూపుటకు ఇష్టపడని యెడల వారి దుమ్మును మన కాళ్ళ నుండి దులిపి వేయుటమే మంచిది. కార్యసిద్ధి నుండి అన్యమనస్కులుగా జేయు అనవసర సంప్రదాయములను దూరపరచి నూతన పనివారిని అభిషేకించి, అనుమతిని తెలియజేద్దాము.

**పనివారిని బయటకు పంపుము :**

అంతియొకయ సంఘము వలె అపోస్తలిక వరమున్న పనివారిని తల్లి సంఘముల నుండి బయటకు పంపుము. నూతన జట్టు యొక్క అనుభవం గల బీజము వలె పౌలు, బర్నబాలను వారు పంపించారు. సహకారిగ మార్కు వారిని వెంబడించాడు (అ.కా. 13:1-5) ఈ మనుష్యులు విలక్షణా సంఘస్థాపనా జట్టు కేంద్ర మయ్యారు. తరువాత రోమా 15:20-21లో చెప్పబడినట్టు వీరు సంఘములు లేని నశించిన పొలములకు వెళ్ళారు. తరువాత అపోస్తలులు పంపించిన సంఘమునకు తిరిగి వచ్చి నివేదికను సమర్పించినారు. దేవునికార్యములను వారికి తెలియజేశారు (అ.కా. 14:26-28). ఇంటి(సొంత) సంఘములోను, బలపరచు సంఘములోను క్రమముగా ఉత్తర ప్రత్యుత్తరములను తెలుపుట ఎంతో అవసరము. తల్లి సంఘము మిషనెరీ చేయు పరి చర్యలు విస్తృత పరచబడ్డ వారి సొంత సంఘపరిచర్యలుగ గుర్తించి ఉత్పత్తి చెందిన నూతన సంఘములు తల్లి సంఘపు బిడ్డలుగా పరిగణించాలి. ఈ విధముగ పంపెడి సంఘముల ఆదేశముతో బయటకు వెళ్ళిన పనివారు పూర్తి అధికారము గలిగి ప్రభువు చేత శక్తి నొంది శిష్యులనుజేయు సమాజమును పునరుత్పత్తి చేస్తారు.

**వారి కార్యసాధకత మూల్యాంకన :**

బలమైన పంపే సంఘము (sending church) పండి, అశ్రద్ధచేయబడ్డ పొలములను చూసి, కోత కొరకు వారి సభ్యులలో కొందరిని సిద్ధపరుస్తారు. దీని బాధ్యతను ఆ సంఘము ఒక మిషను ఏజన్సీతో కలిసి పంచుకుంటుంది. పంపు సంఘము విలక్షణ సంస్కృతి పిలుపు గల వారిని గుర్తించి పరిశుద్ధాత్మ శక్తితో వారిని బయటకు పంపుతుంది. ప్రభువు ఆజ్ఞాపించిన రీతి ప్రజలకు సువార్తను పంచుతున్న వీరిని ప్రార్థనతోను, డబ్బుతోను బలపరుస్తూ, లెక్క అప్పగించు వారినిగా (accountability) చేస్తుంది. పంపు సంఘములో తగినంత మంది పనివారు లేని యెడల సహోదరీ సంఘములను కలిపి పని చేయటానికి ఆహ్వానిస్తుంది. అపొ. పౌలు అ.కార్యములు 16:1-3లో చేసినట్టు, వారు శిష్యులనుగా చేయబోవు వారి సంస్కృతికి దగ్గరగా నుండి మరికొంతమందిని ప్రత్యేక గుంపు సభ్యులుగా చేర్చుకుంటారు. ఈ కార్యముల నిర్వహణలో వివేకముగల పర్యవేక్షకుడు సహాయపడతాడు. అంతియొకయలోని ప్రత్యేక గుంపు, వారు లెక్క అప్పజెప్పవలసియున్న సంఘమునకు వెళ్ళి నివేదికను అందజేశారు. (అ.కా. 14:25-28).

## మార్గదర్శక సూత్రము - 68

## ఉన్నత దృక్పథంలో మందను గౌరవింపుము

యేసు కన్నులతో సంఘమును చూడుము. ప్రభువు తన ప్రజలను ప్రాణమిచ్చునంతగా ప్రేమించాడు. కావున నాయకులు సహితం మందను సన్మానించి ఉన్నత దృక్పథంతో చూడాలి. యెహోషువా వలె జ్ఞానవంతులగు నాయకులు, వారి ప్రజలను గౌరవించి, కలిసి ఒకే శరీరం వలె పనిచేయాలి. విజయవంతులగు కాపరులు, మిషనెరీలు, క్రీస్తు సజీవ శరీరమగు సంఘము ద్వారా పనిచేయు దేవుని శక్తియందు విశ్వాసముంచుతారు. కేవలము సెమినెరీలు, క్రైస్తవ సంస్థలు,

మిషను ఏజన్సీలు మొదలగు వాటి మీద ఆధారపడువారు క్రీస్తు యొక్క సంఘమును అశ్రద్ధ చేస్తారు. సంఘము యొక్క సామర్థ్యమును తక్కువగా అంచనా వేయువారు నియంతలుగా మారి విశ్వాసులను పరిచర్యకు ప్రేరేపించలేరు. వారి సంఘములు నిర్జీవమై పేలవంగా వుంటాయి.

*సంఘవిస్తృతి అంటే నిజంగా ఏమిటో ఇప్పుడు నాకు అర్థమయిందనుకుంటున్నాను! కార్యక్రమములను, మిషను స్థావరములను, సంస్థలను విస్తృతం చేయమని చెప్పేది దయ్యం -మన మందలు కాదు!*

*అవును! మన యజమాని వాటిని చూసినట్లు మనం మన మనుషులను చూద్దాం!*
*అబద్ధములను ఊదు సాతానును ఖాతరు నమ్మవద్దు*
*"యేసు రాజ్యమును వ్యాపింప జేయుటకు నీ గుంపు బలాన్ని కోల్పోయింది. మరెందుకు ప్రయత్నం?*




<u>ముగింపు</u>

సంఘముపట్ల ఉన్నత దృక్పథంగల మిషనెరీలు, అది దేవుని పని చేయగలదని ఎరుగుదురు. ప్రభువు వరముల నెరిగినవారై సంఘములు తమ సొంత నాయకులను లేపుటకు వారు సహాయం చేస్తారు. అటువంటి నాయకులు నశించిన వారిని రక్షించటానికి తమ సంఘములను ప్రేరేపిస్తారు. యేసు ఉపమానములు తెలియజేసేదేమంటే, సృష్టిలోని ప్రతి ఇతర భాగమువలె, ఆయన శరీరము, ఆయన పెండ్లి కుమార్తె అయిన సంఘము, జాతి ప్రకారము ఫలమిచ్చు విత్తనమును తనలో కలిగివుంది. అంతియొకయ సంఘమువలె ఆత్మతో నింపబడ్డ సంఘము దాని DNA ను తీసికొని పోయి నశించిన ప్రదేశములలో గుంపులు పునరుత్పత్తి చెందులాగున దేవుడిచ్చిన అపోస్తలులను పంపుచున్నవి.

వారి సంఘము మీద, వారి శిష్యుల (విశ్వాసుల) మీద తక్కువ అభిప్రాయము గల మిషనెరీలు అపనమ్మకము గలవారై క్రీస్తు ఆశించిన సంఘములను పునరుత్పత్తి చేయలేక పోతున్నారు. అటువంటి మిషనెరీలు వారి సామర్థ్యములను పరంజాను బలపరచటానికి వాడి, కట్టడమును బలహీనపరుస్తున్నారు. అది బైబిలు మార్గదర్శక సూత్రములకు విరోధమైనవి. పౌలువలె వారు సంఘములను స్థానికులకు బదలాయించి తప్పుకోవాలి. స్టెఫెన్‌గారు తన గ్రంథమైన "ప్యాసింగ్ ది బ్యాటన్" నందు వ్యూహమును ఛేదించాలంటే దానిలోనికి ప్రవేశించడమేగాక, దానిలో నుండి బయటకు రాగలగాలంటూ సలహా ఇస్తాడు. షార్ప్ ఈ విధంగా హెచ్చరిస్తాడు, "దీర్ఘకాలం వ్రేలాడే మిషనరీ మే నెల నుండి సెప్టెంబరు వరకూ గోధుమ పొలంలో వుండే రైతుతో సమానము.

అతడు లేత గోధుమ మొక్కల చుట్టూ త్రవ్వుచూ, భూమిలోని పొటాషియం ఎరువుతో ఎలా సర్దుకుపోవాలో విత్తనాలకు చెప్పే వాని వంటివాడు".

బాధపడుతున్న ఈ ప్రపంచం వందల వేల కొలది క్రీస్తు కేంద్ర సంఘముల కొరకు ఎదురు చూస్తుంది. ఉత్సాహకరమైన విషయమేమంటే చరిత్రలో ఎన్నడూ లేనట్టుగ, ప్రజాస్వామ్యము లేని దేశములు వందలకొలది గదిగుంపులతోను, నూతన సంఘములతోను వ్యాపిస్తూ; యేసునందు విశ్వాసంతో ముందుకు పోతుండగా ప్రజాస్వామిక దేశములలో క్రైస్తవ ఉద్యమం ఎంతో స్తబ్ధతగా వుంది. కాబట్టి బైబిలు ప్రమాణములను సంఘములలో నెలకొల్పుతూ వేల కొలది స్థానిక అర్చకేతర నాయకులను బలపరుస్తూ వారికి శిక్షణనిద్దాము.

అంత్యదినములలోనున్న మనము విధేయతగల క్రీస్తు కేంద్ర సంఘములుగ స్థానిక కాపరుల ఆధ్వర్యంలో స్వతఃసిద్ధ ఉద్యమాల ద్వారా ఉద్భవించిన నూతన గుంపులకు త్వరగాను, ఖర్చులేకుండాను శిక్షణనిచ్చి సేవకు విడుదల జేద్దాము. మన ప్రార్థనలను, శక్తి సామర్థ్యములను, నిరంతరంగా నూతన శిష్యులను అనుభవంలేని నాయకులను బలపరచటానికి వినియోగిద్దాము.

జాతుల మధ్య ఆయన శరీరమును నిర్మించుటకును, వారి ప్రజలను విధేయతతో నడిపించునట్లు, పిలువబడిన స్థానిక నాయకులకు పనిని సంతోషంగా బదిలీ చేయుటకును, ప్రభువైన యేసు ఆత్మ మిమ్మును బలపరచును గాక ! ఆమేన్ !

# అనుబంధము

## రెండు శిక్షణా పాఠ్యప్రణాళికలు

ప్యాటర్సన్ హొండ్యూరా ఉత్తర తీరంలో సుమారు ఇరువది సంవత్సరములు గడిపాడు. ఆయన యొక్క సాధారణ, అనుకరణ పద్ధతుల వల్ల తేలికగా సంఘములు కట్టుబడ్డాయి. పర్యవసానంగా ఆయన గౌరవ డాక్టరేటు పట్టాను పొందారు. ఇటువంటి పరిస్థితిలో, కొద్దిపాటి చదువున్న అనుభవం లేని పాస్టర్లను దృష్టిలో ఉంచుకొని ఆయన వారి శిక్షణకని 200 లకు మించి పాకెట్సైజ్ చిన్న పుస్తకములను రచించాడు, మిమియోగ్రాఫ్ (మిమిక్రీ) చేశాడు. ఆ అసలు (Original) పుస్తకములు కళకు, మేథస్సుకు ప్రతీకలు, (20వ పటం చూడుము). బైబిలు ప్రమాణమును తెలియజేయు ఈ ప్రతి పుస్తకము, హాస్యముతో నిండి హృదయములతో మాట్లాడు రీతిగ తయారు చేయబడ్డాయి.

తరువాత ఈ అసలు పుస్తకములను ఆధారం చేసుకొని ప్యాటర్సన్ రెండు సిరీస్లను ప్రచురణ చేశాడు. అవి : 1) శిక్షణ & విస్తృతి (Train and Multiply), 2) సిద్ధపాటు, సమీకరణ (Preparation, Mobilization) "శిక్షణ-విస్తృతి" అను పుస్తకము ప్రారంభస్థాయి నాయకత్వ సిద్ధపాటు కార్యక్రమమును కలిగి వుంది. ఇది ప్రాముఖ్యంగా గుంపులను పునరుత్పత్తి చేయు కాపరుల కొరకు వ్రాయబడి, పనిలో శిక్షణను నేర్పుతూ 2 తిమోతి 2:2 లోని "గొలుసు ప్రతిచర్య" ను తెలియజేస్తుంది. "శిక్షణ - విస్తృతి"విషయ సామగ్రి 65 చిన్న పుస్తకములుగ వుండి "Student Activity" అని పిలువబడు 'మెను' గ వుంది. వారి వారి సంఘముల అవసరతలేమిటో ఎరుగునట్లు శిక్షకులు మొదట శిక్షణార్థులను అడుగుతారు. శిక్షణార్థి అప్పుడు T&M మెనులో చూచి వివిధ పరిచర్యా కార్యాచరణల నుండి 'తన మంద' అత్యవసర అవసరములకు పరిచర్య అవకాశములకు అనుగుణమైన దానిని ఎన్నుకుంటాడు.




అల్పమైనవిగా కన్పించే ఈ పాఠములు, చూసిన వెంటనే ప్రాథమికమైనవిగా కన్పించినా, అవి వ్యక్తిగత ఎదుగుదలకు, పరిచర్యకు అవసరమైన బైబిలు ప్రమాణములు కలిగివుంటాయి. తెలిసికొని చేసే పద్ధతిలో అవి తయారు చేయబడ్డాయి. అనేకమంది అనుభవం గల సంఘస్థాపకులు తాము 3 సం.ముల సెమినరీ విద్యకంటే 'శిక్షణ-విస్తృతి' అను పుస్తకము లోనే పాష్టరు పరిచర్యకు అవసరమైన ఎక్కువ విషయాలు తెలుసుకున్నామని చెబుతారు. మొదటి మూడవ భాగములోని

పాఠములు బైబిలు ప్రమాణములను తెలిసికొనుట, అన్వయించుట కొరకు ఏర్పాటు చేయబడగా, తరువాత మూడవ భాగము క్రైస్తవ నడవడి పరిచర్యకు పునాది అను విషయమును తెలియజేస్తుంది. ఇక మూడవభాగము (1/3) ప్రయోగాత్మక కాపరత్వ పరిచర్యను తెలియజేస్తుంది. ఇది ఉపయోగించు వాని స్నేహితుడు (User - Friendly). ఇది అనేక పొలములలోని మిషనెరీలకు ఎంతో అవసరమైనది. హొండ్యురాలో ఈ 'T&M' విషయ సామగ్రి (Materials) ని నాయకత్వ శిక్షణకు చక్కటి రీతిలో వాడినప్పుడు అమోఘ ఫలితాలనిచ్చి, సంఘ కాపరత్వమునకు ఎలాంటి అవరోధమూ లేకుండానే, బయట ప్రదేశాలలో అనేక నూతన సంఘములు స్థాపించబడ్డాయి. దీని రహస్యం విశ్వాసులను శిక్షణనిచ్చి, పంటకోతకు వీరిని విడుదల చేయటంలోను దాగివుంది. దీనికితోడు రచయిత స్పానిష్ భాషలో సిద్ధపాటు, సమీకరణాలకని P&M నిబంధన పత్రము (manual) ను సంకలనం చేశాడు. (21వ పటం చూడుము). రెండు గ్రంధములునూ గత TEEE విషయ సామగ్రి నుండే సంకలనం చేయబడ్డాయి.

P&M నిబంధన పత్రములు తొమ్మిది కూడా ప్రస్తుతం స్పానిష్ భాషలోనే లభ్యమవుతున్నాయి. మార్గదర్శిని (Work Book) రూపంలోనున్న ఈ పుస్తక పరంపర, ఇప్పటికే పనిలో వున్న కాపరులకు, అర్చకేతర నాయకులకు ఎంతో ఉత్తేజకరంగా వుంటుంది. ప్రయోగాత్మక ఇంటిపనిని, స్వపరీక్షలను (Self-examinations) గలిగి అసంఖ్యాక గ్రూపులతో కూర్చబడ్డ ఈ P&M మార్గదర్శిని చదువు వారి చెలికాడు (Reader - Friendly). శిష్యులను తయారు చేయుటకు ఈ పుస్తక సముదాయము ఎంతో అనుసరణీయము.




– ఆ మే న్ –